

కనకారెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న ఎంపీ కవిత

బాధిత కుటుంబానికి ఎంపీ పరామర్శ

దంతాలపల్లి, ఏప్రిల్ 25: మండలంలోని రేపోణి గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన నాగిరెడ్డి కనకారెడ్డి కుటుంబ సభ్యులను బీఆర్ఎస్ మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి మాలోత్ కవిత పరామర్శించారు. కనకారెడ్డి చిత్రపటానికి పూలమాల నివాళులర్పించారు. ఆమె వెంట బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ధర్మారపు వేణు, జిల్లా నాయకుడు వొలాద్రి మల్లారెడ్డి, వైస్ ఎంపీపీ కొంపెల్లి పద్మ వెంకన్న, సాధు శ్రీనువాస్‌రెడ్డి, వెంకన్న, శ్రీను, రవి ఉన్నారు.

ఆల్ ఇండియా జేఈఈ మెయిన్స్‌లో జెమినీ నాయక్‌కు 54వ ర్యాంకు

జెమినీ నాయక్

డోర్నకల్, ఏప్రిల్ 25: డోర్నకల్ మున్సిపాలిటీ బంకంట్‌సింగ్ తండాకు చెందిన జాటోత్ జెమినీ నాయక్ ఆల్ ఇండియా జేఈఈ మెయిన్స్ ప్రతిభ కనబరిచారు. గురువారం విడుదలైన జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో 300మార్కులకు గాను 243 సాధించి ఆల్ ఇండియా 54వ ర్యాంకు సాధించారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా మహబూబాబాద్ జిల్లా, మహబూబాబాద్ మండలం, మహబూబాబాద్ గ్రామ కాపురస్తులగు శ్రీ వంగ ఉమా, భర్త: శివ సిద్దయ్య, నివాసం: మహబూబాబాద్, మండలం మహబూబాబాద్, జిల్లా: మహబూబాబాద్ వీరు శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ మహబూబాబాద్ బ్రాంచీ వారిని ఋణ సదుపాయం పొందుటకు హామీగా ఈ దిగువ షెడ్యూల్ ఆస్తిని తమ రిజిష్టర్ విక్రయ దస్తావేజు నెం. 6680/2023, తేది: 27-05-2023 మహబూబాబాద్ సబ్ రిజిస్ట్రార్ వారి సమక్షములో రిజిష్టర్ కాబడిన దాని ద్వారా సంక్రమించిన ఆస్తిని హామీగా ప్రతిపాదించగా సదరు శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ వారు తమ సమ్మతిని తెలిపియున్నారు. సదరు షెడ్యూల్ ఆస్తి విషయమై గాని సదరు ఋణ సదుపాయ విషయమైగాని ఎవరికేని ఎలాంటి అభ్యంతరములు ఉన్నచో ఈ ప్రకటన వెలువడిన (3) దినములలో తగు ఆధారములతో ఈ దిగువ తెలిపిన అడ్రస్ యందు సంప్రదించగలరు. లేని యెడల ఎలాంటి అభ్యంతరములు లేవని తలచి సదరు ఋణ సదుపాయ విషయమై పై కంపెనీ వారు తదుపరి చర్యలు గైకొందురు. గడువు తర్వాత వచ్చిన అభ్యంతరములు పరిగణలోకి తీయకేబడవు.

షెడ్యూలు ఆస్తి: మహబూబాబాద్ జిల్లా, మహబూబాబాద్ మండలం, మహబూబాబాద్ మున్సిపల్ పరిధిలోని ఇ.నెం. 6-1-130/Z 113 (PTIN No. 11608013561) గా గల AC Sheet కప్పుగల గృహ నిర్మిత విస్తీర్ణం: 120 చ.గ.లు సమము 100.93 చ.మీ.లు గల దానికి హద్దులు: తూర్పు: ప్రపోజుడు రోడ్డు, పడమర: ఇతరుల గృహము, ఉత్తరం: లింగంపల్లి రమణయ్య గారి గృహము, దక్షిణం: ఇతరుల గృహము.
తేది. 25-04-2024
ఇట్లు: **బి. ఆనంద్ కుమార్,** అడ్వకేట్, మహబూబాబాద్, 506 101, Cell: 9440241819.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా మహబూబాబాద్ జిల్లా, మహబూబాబాద్ మండలం, మహబూబాబాద్ గ్రామ కాపురస్తులగు శ్రీ జాటోతు వెంకటేష్ తండ్రి: కొమురెల్లి, నివాసం: మహబూబాబాద్, మండలం మహబూబాబాద్, జిల్లా: మహబూబాబాద్ వీరు శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ మహబూబాబాద్ బ్రాంచీ వారిని ఋణ సదుపాయం పొందుటకు హామీగా ఈ దిగువ షెడ్యూల్ ఆస్తిని తమ రిజిష్టర్ గిఫ్ట్ దస్తావేజు నెం. 12774/2019, తేది: 10-10-2019 మహబూబాబాద్ సబ్ రిజిస్ట్రార్ వారి సమక్షములో రిజిష్టర్ కాబడిన దాని ద్వారా సంక్రమించిన ఆస్తిని హామీగా ప్రతిపాదించగా సదరు శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ వారు తమ సమ్మతిని తెలిపియున్నారు. సదరు షెడ్యూల్ ఆస్తి విషయమై గాని సదరు ఋణ సదుపాయ విషయమైగాని ఎవరికేని ఎలాంటి అభ్యంతరములు ఉన్నచో ఈ ప్రకటన వెలువడిన (3) దినములలో తగు ఆధారములతో ఈ దిగువ తెలిపిన అడ్రస్ యందు సంప్రదించగలరు. లేని యెడల ఎలాంటి అభ్యంతరములు లేవని తలచి సదరు ఋణ సదుపాయ విషయమై పై కంపెనీ వారు తదుపరి చర్యలు గైకొందురు. గడువు తర్వాత వచ్చిన అభ్యంతరములు పరిగణలోకి తీయకేబడవు.

షెడ్యూలు ఆస్తి: మహబూబాబాద్ జిల్లా, మహబూబాబాద్ మండలం, ఉత్తర తండ గ్రామ పంచాయతీ (పాత గ్రామ పంచాయతీ మేమునూరు) పరిధిలోని ఇ.నెం. 6-118, ఖాళీ స్థలము విస్తీర్ణం: 205.55 చ.గ.లు సమము 171.87 చ.మీ.లు గల దానికి హద్దులు: తూర్పు: గ్రామ పంచాయతీ రోడ్డు, పడమర: గవర్నమెంటు స్కూలు, ఉత్తరం: భూక్య భావుసింగ్ గృహము, దక్షిణం: భూక్య హేమ్లు గృహము.
తేది. 25-04-2024
ఇట్లు: **బి. ఆనంద్ కుమార్,** అడ్వకేట్, మహబూబాబాద్, 506 101, Cell: 9440241819.

ప్రకటన

ఇందుమూలముగా నాక్షయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **మరిపెడ బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **దారావతు లక్ష్మి** W/o: **నాగులు,వయస్సు :** 30సం॥లు, **వృత్తి: గృహిణి, నివాసం:** బచ్చోడు గ్రామం, తిరుమలాయపాలెం మండలం, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు.కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, కైయిములు, తనఖాలు అగ్రిమెంట్లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి **3** రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్షయింటు బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్తి : గ్రామపంచాయితీ మరిపెడ మండలం, మండల పరిషత్తు మరిపెడ, జిల్లా, జిల్లా పరిషత్తు మరియు జిల్లా రిజిస్ట్రార్ వరంగల్, మహబూబాబాద్ సబ్ రిజిస్ట్రార్ వారి పరిధిలోని మరిపెడ గ్రామంలోని ఖఖ్రీ సర్వే నెం.505 మింజులే ప్లాట్ నెం.11లోని, **డాక్యుమెంట్ నెం. 3623/2019,** నివేశన సముదాయంలో గల ఖాళీ స్థల విస్తీర్ణము : 148.75 చ॥గ॥ సమము 124.37చ॥మీ॥ ఇందులో ఎలాంటి కట్టడములు, నిర్మాణములు లేవు. ఏ వార్డు, బ్లాకునకు సంబంధించినది కాని ఆస్తికి హద్దులు : **తూర్పు :** ప్లాట్ నెం. 12 లోని వాంకుడోతు రెడ్డి గారి స్థలము, **పడమర :** ప్లాట్ నెం.10లోని భూక్య సాంత్రియ గారి స్థలము, **ఉత్తరం :** 15 ఫీట్ల ప్రపోజుడ్ రోడ్, **దక్షిణము :** వి. వెంకటరెడ్డి గారి స్థలము.

జి.హరేందర్ రెడ్డి
అడ్వకేట్, ఖమ్మం.సెల్ : 9848022542

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

బిజినెస్ ఆఫర్

★స్త్రీ/పు అవకాశం తక్కువ పెట్టుబడితో 25 రకాల వెజ్-నాన్ వెజ్ పచ్చళ్ళు షాపుని మీ ఏరియాలో స్థాపించి నెలకు 30 వేలు ఆపైన ఆదాయం పొందండి. సెల్: 8143909459.
NTW-323248

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777618
WARANAGAL
9182777556
9182777557
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
MAHABUBABAD
9182777554
JANGAON
9182777565

- ఏ గ్రేడ్ ధాన్యాన్ని కామన్ గ్రేడ్‌గా పరిగణించడమెలా..?
- ఇప్పుడు బస్తాలు కుట్టడానికి దారం తెచ్చుకోమంటాండ్రు..
- ఇంకొన్నాళ్లయితే బస్తాలు తెచ్చుకొమ్మంటారా..?
- మునిగలవీడు ధాన్యం కొనుగోలు కేంద్రంలోని రైతుల ఆందోళన

ఎంటీయూ 1010 రకం ధాన్యానికి ఏ గ్రేడ్ ధర చెల్లించాలి

మునిగలవీడు ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద ఆందోళన చేస్తున్న రైతులు

ఏ గ్రేడ్‌గా గుర్తించిన ధాన్యం స్లిప్‌ను కామన్ గ్రేడ్‌గా మార్చిన దృశ్యం

నెల్లికుదురు, ఏప్రిల్ 25: ఎంటీయూ 1010 రకం ధాన్యాన్ని కామన్ గ్రేడ్‌గా కాకుండా గ్రేడ్-ఏగా గుర్తించి క్వింటాల్‌కు రూ.2,203 చెల్లించాలని రైతులు పట్నంశెట్టి నాగరాజు, ఎన్ భిక్షంరెడ్డి, బైస స్వామి సంబంధిత అధికారులను డిమాండ్ చేశారు. ఎంటీయూ 1010 రకం ధాన్యాన్ని వ్యవసాయ అధికారులు గ్రేడ్ ఏ గుర్తించకపోవడంతో క్వింటాల్‌కు రూ. 20 నష్టపోతున్నామని గురువారం రైతులు మునిగలవీడు ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ.. మునిగలవీడు పరిధిలో సుమారుగా 1400 ఎకరాల్లో 33,600 క్వింటాళ్ల దిగుబడి వచ్చినట్లు తెలిపారు. వ్యవసాయ అధికారులు ఎంటీయూ 1010 రకం ధాన్యాన్ని గ్రేడ్ ఏ గుర్తించి క్వింటాలు రూ. 2203 చెల్లించాల్సి ఉండగా, కామన్ గ్రేడ్‌గా గుర్తించి క్వింటాల్‌కు రూ.2183 ధర నిర్ణయిస్తున్నారు. దీంతో రైతులు క్వింటాల్‌కు రూ. 20 చొప్పున నష్టపోతున్నారని అన్నారు. ఈ విషయంపై జిల్లా వ్యవసాయ సహాయక సంచాలకుడు లక్ష్మీనారాయణను వివరణ కోరగా.. ఎక్కడో చిన్నతప్పిదం జరిగిందని, ఎంటీయూ 1010 రకం ధాన్యం క్వింటాల్‌కు రూ.2,203 ధరనే చెల్లిస్తామని తెలిపారు. రైతులకు రూపాయి కూడా నష్టం జరగకుండా చూస్తామని తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో గతంలో ఎన్నడూ లేనివిధంగా కాంటాలు పెట్టిన తర్వాత బస్తాలు కుట్టడానికి రైతులే ధారం కొనివ్వాలని ఆంక్షలు పెడుతున్నారని, ఇంకొన్నాళ్లయితే బస్తాలు కూడా రైతులే తెచ్చుకోవాలని చెప్పెలా ఉన్నారని రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రేడ్ ఏ ధాన్యానికి కామన్ ధర చెల్లించడమేంటి..?, వ్యవసాయ అధికారులు నిబంధన ప్రకారం ధాన్యం రకాన్ని గుర్తించి సీల్ చేశాక, తిరిగి స్లిప్పుల్లో మార్పు చేయడమేంటని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు బైస స్వామి, దేశబోయిన రమేశ్, చొప్పరి యాకయ్య, కుమ్మరి రాజాలు, కొండ ఉప్పలయ్య, కొండ వీరమల్లు, ఎన్ భిక్షంరెడ్డి, కొండ ఐలయ్య, నిరుకంటి గోపాల్‌రెడ్డి, కొమ్మనబోయిన ముకేశ్, బైస ఉప్పలయ్య, వీరేంకులు, బానోత్ హనుమ పాల్గొన్నారు.

ఉరేసుకొని ఇంటర్ విద్యార్థిని ఆత్మహత్య

ప్రవళిక (ఫైల్)

పెద్దవంగర, ఏప్రిల్ 25: ఉరేసుకొని ఇంటర్ విద్యార్థిని ఆత్మహత్య చేసుకున్న ఘటన మండలంలోని చిట్యాల గ్రామంలో గురువారం జరిగింది. ఎస్సై మహేశ్ కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన ఈదురు ప్రవళిక (16) మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని సోషల్ వెల్ఫేర్‌లో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్నది. ఇంటర్ పరీక్షల్లో ఫెయిల్ కావడంతో మనస్తాపానికి గురైన ప్రవళిక ఇంట్లో ఫ్యాన్‌కు ఉరేసుకున్నది. గమనించిన కుటుంబ సభ్యులు తొర్రూరులోని ఓ ప్రైవేట్ దవాఖానకు తరలించగా, అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. మృతురాలి తండ్రి రాంనర్సయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

స్నేహితుడి వైద్య ఖర్చులకు ఆర్థికసాయం

నగదు అందిస్తున్న కిశోర్

కేసముద్రం, ఏప్రిల్ 25 : అనారోగ్యంతో బాధపడుతున్న స్నేహితుడికి చిన్ననాటి స్నేహితులు అండగా నిలిచారు. మండలంలోని ఉప్పరపల్లి గ్రామానికి చెందిన అన్నెపాక సురేందర్ మెదడు, గొంతు సంబంధిత వ్యాధితో కరీంనగర్‌లోని ఓ దవాఖానలో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న చిన్ననాటి స్నేహితులు, 1994-95 విద్యా సంవత్సరంలో కేసముద్రం స్టేషన్ హైస్కూల్‌లో చదివిన పూర్వ విద్యార్థులు రూ.38వేల ఆర్థిక సాయాన్ని గురువారం అందించినట్లు దూశెట్టి కిశోర్ తెలిపాడు. అయితే, మెరుగైన వైద్యం అందించేందుకు స్నేహితులు ఆర్థిక సహాయం చేయగా, సురేందర్ సాయంత్రం మృతి చెందాడు. దీంతో స్నేహితులు కన్నీరు మున్నీరుగా విలపించారు.

కౌంటింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఎన్నికల అబ్జర్వర్ రచిత్‌రాజ్

ఎన్నికల నియమాలు పాటించాలి

మహబూబాబాద్ రూరల్, ఏప్రిల్ 25 : పార్లమెంట్ ఎన్నికల నియమాలు తప్పని సరిగా ప్రతి ఒక్కరూ పాటించాలని జిల్లా ఎన్నికల జనరల్ అబ్జర్వర్ రచిత్‌రాజ్ అన్నారు. గురువారం పట్టణంలోని సోషల్ వెల్ఫేర్ పాఠశాలలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్‌లు, ఓట్ల లెక్కింపు కేంద్రాలను ఎస్పీ సుధీర్‌రాంనాథ్ కేకన్‌తో కలిసి పరిశీలించారు. జిల్లాలోని అన్ని చెక్ పోస్టుల వద్ద తనిఖీలు చేయాలని, ప్రతి అధికారి అప్రమత్తంగా ఉండాలన్నారు. స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద పటిష్టమైన బందోబస్తు ఉండాలని అవాంఛనీయ ఘటనలు జరగకుండా పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అడిషినల్ ఎస్పీ చెన్నయ్య, ట్రైనీ ఐపీఎస్ పండరీ చేతన్, డీఎస్పీ తిరుపతి రావు తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న సుధాకర్‌రెడ్డి

ఉక్కు పరిశ్రమను విస్మరించిన బీజేపీని బొందపెట్టాలి

సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి సుధాకర్‌రెడ్డి

కురవి, ఏప్రిల్ 25 : బయ్యారం ఉక్కు పరిశ్రమను విస్మరించిన బీజేపీని పార్లమెంట్ ఎన్నికల్లో బొంద పెట్టాలని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్‌రెడ్డి అన్నారు. గురువారం కురవి మండల కేంద్రంలోని ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. బయ్యారం ఉక్కు పరిశ్రమ, కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ, గిరిజన యూనివర్సిటీపై ఏనాడూ మాట్లాడని బీజేపీని గద్దెదించాలన్నారు. పార్లమెంట్ ఎన్నికలల్లో మళ్లీ ఓటడిగేందుకు వస్తున్న బీజేపీ బుద్ధి చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి కరణం రాజన్న, బాల కృష్ణ, పోలెపాక వెంకన్న, తురక రమేశ్, సమ్మయ్య, ఉప్పలయ్య, నాగరాజు, కృష్ణ, నాగేశ్వరరావు, వెంకన్న పాల్గొన్నారు.

హరితహారంపై ఎందుకింత నిర్లక్ష్యం?

- సెక్రటరీలు, ఈజీఎస్ సిబ్బంది పనితీరుపై ఏపీడీ మండిపాటు
- సుమారు 60 శాతం మొక్కలు ఎండిపోయాయని ఆగ్రహం
- ఉపాధి పనుల్లోనూ అవకతవకలు జరిగినట్లు గుర్తింపు
- రూ.7లక్షల రికవరీకి ఆదేశం

సామాజిక తనిఖీలో అవకతవకలపై సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న ఏపీడీ శాంతకుమారి

బయ్యారం, ఏప్రిల్ 25 : హరితహారం మొక్కలపై ఎందుకింత నిర్లక్ష్యమని ఏపీడీ శాంతకుమారి ఉపాధి ఇబ్బంది, సెక్రటరీలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఉపాధి పనులపై సామాజిక తనిఖీ ఓపెన్ ఫోరం నిర్వహించారు. ఏప్రిల్ 2023 నుంచి మార్చి 2024 వరకు మండలంలోని 29 పంచాయతీల్లో జరిగిన పనులకు సంబంధించి సామాజిక తనిఖీ నిర్వహించారు. మొత్తం రూ.5,63,47,038లతో 412 పనులు జరుగగా, ఇందులో రూ.7,01,000 అవకతవకలు జరిగినట్లు గుర్తించారు. ఉపాధి సిబ్బంది, సెక్రటరీల నుంచి వాటిని రికవరీ చేయాలని ఏపీడీ అధికారులు ఆదేశించారు. ముఖ్యంగా హరితహారంలో భాగంగా గ్రామాల్లోని రహదారులకు ఇరువైపులా, నర్సరీలు, ఇండ్లు, కార్యాలయాల్లో నాటిన మొక్కల సంరక్షణ విషయంలో ఎందుకింత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారి ఆగ్రహం వ్యక్తం చేశారు.

సుమారు 50శాతం నుంచి 60 శాతం వరకు మొక్కలు ఎండిపోయినట్లు గుర్తించారు. మొక్కలు నాటేందుకు అధికంగా నిధులు ఖర్చు చేసినట్లు రికార్డులో ఉన్నా ఫలితం లేకుండా పోయిందని, మళ్లీ మొక్కలు నాటించాలని, లేకపోతే మొక్కలు నాటేందుకు అయిన ఖర్చులను బాధ్యుల నుంచి రికవరీ చేస్తామని హెచ్చరించారు. అదేవిధంగా గ్రామాల్లో జరిగిన ఉపాధి పనుల్లో సైతం అవకతవకలు జరిగినట్లు గుర్తించారు. ఈజీఎస్ సిబ్బంది రికార్డుల నిర్వహణ సరిగ్గా లేకపోవడం, పని చేయని వారికి మస్టర్లు వేయడం, కొందరు కూలీలు వచ్చినప్పటికీ వారికి మస్టర్లు వేయకపోవడం మరి కొన్నిచోట్ల ఇంకుడు గుంతలు నిర్మించకున్నా బిల్లులు డ్రా చేయడం వంటి అవకతవకలు జరిగినట్లు గుర్తించారు. క్షేత్రస్థాయిలో ఫీల్డ్‌అసిస్టెట్లు, సెక్రటరీల మధ్య సమన్వయం లేకనే పనులు సరిగ్గా జరగడం లేదన్నారు. పని ప్రదేశాల్లో టెంట్లు, తాగునీరు వంటి ఏర్పాట్లు చేయకపోవడంతో కూలీలు ఇబ్బంది పడుతున్నాయనే విషయాన్ని సామాజిక తనిఖీ బృందం సభ దృష్టికి తీసుకురాగా, కనీస సౌకర్యాలు కల్పించాలని ఏపీడీ ఆదేశించారు. రోజు వారీ దీవాస్ కార్యక్రమం నిర్వహణ సరిగ్గా లేకపోడంతో సెక్రటరీలకు అధికారులు రూ.వెయ్యి జరిమానా విధించారు. ఈ కార్యక్రమంలో అంబుడ్స్‌మెన్ అదామ్, విజిలెన్స్ అధికారి నరేశ్, ఎంపీడీవో శ్రీనివాసరావు, ఏపీవో నరేశ్, మాధవి, ఎస్ఆర్‌పీ కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎనిమిది గంటల పని విధానం అమలు చేయాలి

కేసముద్రం, ఏప్రిల్ 25 : నాలుగు లేబర్ కోడ్ చట్టాలను రద్దు చేసి ఎనిమిది గంటల పని విధానాన్ని అమలు చేయాలని ఐఎఫ్‌టీయూ జిల్లా కార్యదర్శి కన్మంత రెడ్డి భాస్కర్‌రెడ్డి అన్నారు. మే డే కర పత్రాలను గురువారం మండల కేంద్రంలో ఆవిష్కరించి మాట్లాడారు. ఇచ్చిన హామీలు అమలు చేయడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయన్నారు. నిరుద్యోగులకు 2 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చి, అధికారంలోకి వచ్చిన తర్వాత విస్మరించారని ఆరోపించారు.గురునాథం, శ్రీనివాస్, మల్లయ్య, నరేశ్, రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి సైన్స్ సెమినార్‌కు సునీత ఎంపిక

వరుసగా ఐదోసారి ప్రశంసాపత్రం అందుకున్న ఉపాధ్యాయురాలు

సునీత

మహబూబాబాద్ రూరల్, ఏప్రిల్ 25: సైన్స్ ఎడ్యుకేషన్ రైసింగ్ భారత్ అనే అంశంపై రాష్ట్ర విద్యా పరిశోధన మండలి ఆధ్వర్యంలో గురువారం హైదరాబాద్‌లో ఆన్‌లైన్ విధానంలో సెమినార్ నిర్వహించారు. పట్టణంలోని జడ్పీహెచ్ఎస్ కంకరబోర్డ్‌లో జీవశాస్త్రం బోధిస్తున్న ప్రభుత్వ ఉపాధ్యాయురాలు రాధారపు సునీత సెమినార్‌లో పాల్గొని ప్రతిభ కనబరిచారు. ఆమె ప్రశంసాపత్రాన్ని అందజేయనున్నారు. సునీత వరుసగా ఐదోసారి రాష్ట్రస్థాయి సెమినార్‌కు ఎంపికై ప్రశంసాపత్రాలను పొందడంపై ఉపాధ్యాయులు ఆమెను అభినందించారు.

మెప్మా సిబ్బందితో ప్రతిజ్ఞ చేయిస్తున్న మున్సిపల్ కమిషనర్ శాంతికుమార్

ఓటు వేయండి.. భవితకు బాటలు వేయండి

తొర్రూరు మున్సిపల్ కమిషనర్ శాంతికుమార్

తొర్రూరు, ఏప్రిల్ 25: 'ఓటు వేయండి.. భవితకు బాటలు వేయండి' అని మున్సిపల్ కమిషనర్ శాంతి కుమార్ అన్నారు. డివిజన్ కేంద్రంలోని మున్సిపాలిటీ కార్యాలయంలో గురువారం మెప్మా సిబ్బందితో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. ఓటు వజ్రాయుధమని, అర్హులందరూ వినియోగించుకొని మంచి నాయకుడిని ఎన్నుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డీఎం విజయ, వార్డ్ ఆఫీసర్ లావణ్య, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

ఆయిల్‌పామ్ తోటలను జాగ్రత్తగా కాపాడాలి

మహబూబాబాద్ రూరల్, ఏప్రిల్ 25 : వేసవిలో ఆయిల్‌పామ్ తోటలను జాగ్రత్తగా కాపాడాలని రాష్ట్ర ఉద్యాన సంచాలకుడు కే అశోక్‌రెడ్డి రైతులకు సూచించారు. గురువారం వరంగల్ జిల్లా ఉద్యాన శాఖ కార్యాలయం నుంచి ఆయిల్ పామ్ మొక్కల సంరక్షణపై జిల్లా ఉద్యాన శాఖ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్‌ను నిర్వహించారు. ఆయిల్ పామ్ తోటల్లో మొక్కలను మూడు అడుగుల దూరంలో పూతకు జనుమును చిన్న ముక్కలుగా చేసి పాదు చుట్టూ వేసుకోవాలన్నారు. విధిగా ప్రతి మొక్కకు 8 లీటర్ల సామర్థ్యం గల డ్రిప్పర్లను అమర్చుకోవాలని, వేసవిలో మొక్కలకు తడి ఆరకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన శాఖ అధికారి మరియన్న, అధికారులు విష్ణు, రాజేశ్, అరుణ్, అనిత, రాములు పాల్గొన్నారు.

చివరి రోజు 17 నామినేషన్లు

స్వతంత్ర ఎంపీ అభ్యర్థిగా నామినేషన్ వేస్తున్న మైపాతి అరుణ్

మహబూబాబాబద్ రూరల్, ఏప్రిల్ 25 : పార్లమెంట్ నామినేషన్ల ప్రక్రియ ముగిసింది. చివరి రోజు 17 మంది అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి అద్వైత్ కుమార్ సింగ్ తెలిపారు. బీజేపీ నుంచి అజ్మీరా సీతారాంనాయక్, తెలంగాణ జాంగీర్ పార్టీ నుంచి వాంకుడోత్ రవికుమార్, స్వతంత్ర అభ్యర్థిగా గుగులోతు శేఖర్, బీఆర్ఎస్ నుంచి మాలోత్ కవిత, స్వతంత్ర అభ్యర్థి పోరిక అశోక్, సోషలిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా నుంచి కృష్ణవేణి, భారతీయ జనతా పార్టీ (డమ్మీ) నుంచి జాటోత్ జమున, స్వతంత్ర అభ్యర్థి మైపతి అరుణ్, ధర్మ సమాజ్ పార్టీ నుంచి రవ్వ భద్రమ్మ, స్వతంత్ర అభ్యర్థి బానోత్ ప్రేలాల్, స్వతంత్ర అభ్యర్థి ధరావత్ వెంకన్న, స్వతంత్ర అభ్యర్థి లక్ష్మీనారాయణ, గోండువాన గణతంత్ర పార్టీ నుంచి సోయం కన్నారాజు, బీఎస్పీ నుంచి కోనేటి సుజాత, స్వతంత్ర అభ్యర్థి జాటోత్ చక్రవర్తి, స్వతంత్ర అభ్యర్థి బోడ ప్రశాంత్ నామినేషన్ దాఖలు చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి తెలిపారు.

సమావేశంలో మాట్లాడుతున్న రమేశ్ నాయక్

గుర్తింపు కోసమే రెబల్‌గా నిలిచాను

గూడూరు, ఏప్రిల్ 25 : గుర్తింపు కోసమే గతంలో అసెంబ్లీ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేశానని కాంగ్రెస్ బహిష్కృత నేత, మాజీ ఎంపీపీ నూనావత్ రమేశ్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఆయన తన అనుచరులతో కలిసి మాట్లాడారు. తనను తిరిగి కాంగ్రెస్ పార్టీలోకి పార్టీ క్రమశిక్షణ సంఘం చైర్మన్ ఆహ్వానించడంపై పార్టీ అధిష్ఠానానికి, జిల్లా అధ్యక్షుడికి కృతజ్ఞతలు తెలిపారు. తాను ఏనాడు పార్టీకి వ్యతిరేకంగా పనిచేయలేదని, రాహుల్ గాంధీని ప్రధాని చేయడం, బలరాంనాయక్‌ను ఎంపీగా చూడడమే తన కోరిక అని, అందుకోసం నిరంతరం శ్రమిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో గుగులోత్ లక్ష్మణ్, మండల మల్లేశ్, గోదాసి వెంకన్న, కృష్ణ, గోపగాని యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

నల్లెల్ల చెరువులో 11 కిలోల చేప

దొరికిన చేపను చూపుతున్న మత్స్యకారులు

కురవి, ఏప్రిల్ 25: మండలంలోని నల్లెల్ల చెరువులో గురువారం మత్స్యకారులు చేపలు పట్టారు. మత్స్యకారుడు కంథయ్య వేసిన వలకు 11కిలోల చేప చిక్కింది. భారీ సంఖ్యలో ప్రజలు తరలివచ్చి చేపను ఆసక్తిగా చూశారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

పెద్దవంగర, ఏప్రిల్ 25 : సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని వడ్డెకొత్తపల్లి పల్లె దవాఖాన వైద్యుడు ఇమ్మడి రాజ్‌కుమార్ అన్నారు. ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా గురువారం నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. సీజనల్‌లో వచ్చే వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండా